


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 6 అక్టోబర్ 2025 11 పేజీలు


# అందరి చూపు 8 పైనే



- ఎన్నికలు నిర్వహిస్తారా.. లేదా..?
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం అభ్యర్థుల పాట్లు
- అప్పుల ఊబిలోకి గ్రామస్థాయి నాయకులు
- ఆస్తులు అమ్ముకుంటూ హోదా కోసం పోరాటం
- ఓటర్ల అంచనాలే నాయకుల కష్టాలకు కారణం



2లో

సూర్య కోనరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని జీఓ 9ని విడుదల చేసింది. రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పించ లేదంటూ కొందరు బీసీ రిజర్వేషన్లపై హై కోర్టుకు వెళ్లారు.దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం గవర్నర్ వద్ద అసెంబ్లీ ఆమోదించిన బిల్లు పెండింగ్‌లో ఉంటే జివో ఎలా విడుదల చేస్తారంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. గవర్నర్ ను ఒప్పించి రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలంటూ హై కోర్టు ఈ నెల 8వతేదీకి వాయిదా వేసింది. దీంతో ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా లేదా అంటూ ప్రశ్నించుకోవడం చర్చనీయాంశమైంది. ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది ఈ నెల 8వ తేదీన తేలుతుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- స్థానిక సంస్థల ఎన్నికల సన్నహక సమావేశంలో పాల్గొన్న విప్

సూర్య రుద్రంగి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శుభం గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా(మిగతా 2లో)






## స్వర్గీయ వెంకటస్వామి (కాక) చేసిన సేవలు మరవలేనివి

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య ధర్మపురి

మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కాక వెంకటస్వామి జయంతినీ పురస్కరించుకొని ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ కాక చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ (మిగతా 2లో)

# అందరి చూపు 8 పైనే

**సూర్య కోనరావుపేట**

రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల కోసం ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించింది. ఎన్నికలు నిర్వహించేందుకు సిబ్బందిని అన్ని విధాలుగా సమాయత్తం చేసింది.

**- స్థానిక సంస్థల ఎన్నికలపై జోరందుకున్న చర్చలు..**

ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడంతోగ్రామాలు, మండలాల్లో ఎన్నికలపై చర్చలుజోరందుకున్నాయి. రాజకీయ రంగుల ప్రపంచంమోజులో చిక్కుకుపోయి, తమ జీవితాలను సర్వనాశనంచేసుకుంటున్నారు. కేవలం పదవి కోసం తమ ఆస్తులను సైతం అమ్మి ఎన్నికల్లో గెలవాలనే సంకల్పంతో పీకల్లోతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేవలం హెరీదా కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్షలు, కోట్లు ఖర్చు పెట్టి ఆర్థికంగా చితికిపోతున్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా.స్థాయి వరకు ఎందరో నాయకులు రాజకీయ ఊబిలోకూరుకుపోయి లోలోన కుమిలిపోతున్నారు. స్థానిక సంస్థల పదవులు అయిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవుల నుంచి వచ్చే ఆదాయం నామమాత్రం. కానీ అధికారం, హెరీదా దర్పం కోసం నాయకులు చేసేఖర్చులు మాత్రం తడిసి మోపెడవుతున్నాయి. ఎన్నికల్లో కోట్లు ఖర్చు చేసేందుకు వెనుకాడకపోవడం, గెలిచినా హెరీదా తగ్గకుండా చూసుకోవడం కోసం నిత్యం భారీగా వ్యయం చేయాల్సి వస్తుంది.

**- ఓటు కోసం పాట్లు..**

**డబ్బులు లేకుంటే గెలవడం కష్టం..**

తాజాగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం జోరందుకున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఓట్ల కోసం పాట్లు పడుతున్నారు. ఓ వైపు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఏ గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ ఏసామాజికవర్గానికి రిజర్వు అయ్యిందో తేలడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. దసరా పండుగ సందర్భంగా ఓట్ల కోసం అభ్యర్థులు ఓటర్ల ఇంటికి పరుగులు పెడుతూ పండగకు వారికి కావలసిన ఏర్పాట్లు చేశారు. విందు, వినోదాల కోసం డబ్బులు బారీగానే ఖర్చు చేసుకున్నారు. ఇంత ఖర్చు చేసిన కూడా ఈ నెల 8వ తేదీన హై కోర్టు ఇచ్చే తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. ఇక నిజమైన ప్రజాస్వామ్యం నిలబడాలంటే... నాయకులు ప్రలోభాలకు గురి చేయకుండా ఓట్లను అడగాలి. ఓటర్ల నోటుకు ఆశపడకుండా తమ ప్రాంత అభివద్దికి ఓటు వేయాలి. ఈ ఆలోచనా విధానాలు మారినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యంవస్తుంది. ప్రాంతం, గ్రామం అభివృద్ధి చెందుతుంది.ఓటును అమ్ముకుంటే అభివద్ధి కావాలని అడిగే హక్కు కూడా కోల్పోతారు. నాయకులు కూడా డబ్బులు పంచకుండా ఓట్లడగాలి. కానీ నాయకులే ముందుగా ఓటర్లను ప్రలోభపెడుతున్నారు. డబ్బులు ఇచ్చి ఓట్లడిగే సంస్కృతి మారాలి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థులు ఎంపిక తదితర అంశాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలకు నిధులు వెచ్చించి అభివృద్ధి సంక్షేమాన్ని ముందుకు తీసుకుపోతుందన్నారు.కార్యకర్తలు, నాయకులు చెప్పే ప్రతి సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రుద్రంగి బిడ్డగా ఇక్కడి నుండి గెలిచి అనేక నిధులు తీసుకువచ్చి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో సర్వేల ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తూమ్ జలపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కేసి రెడ్డి నర్సారెడ్డి, కొమ్ము రవీందర్ రెడ్డి, జక్కు మోహన్, వంశి, తర్రె లింగం, ధర్నా మల్లేశం, మాడిశెట్టి అభిలాష్, ఆకుల గగన్, ఎర్రం రాజలింగం, అరవింద్, గంధం మనోజ్, ఆర్మూర్ నర్సయ్య, శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువు మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయండి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

వరద తాకిడికి తెగిపోయే ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న జగిత్యాల జిల్లా కేంద్రంలోని కండ్లపల్లి చెరువు కట్టను వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జగిత్యాల పట్టణ వాణి నగర్, బీట్ బజార్, పురానిపేటకు గంగపుత్ర సభ్యులు ఎమ్మెల్యేని కలిసి చెరువు కట్ట మరమ్మతులు వెంటనే చేపట్టాలని వినతిపత్రం అందించారు. జగిత్యాల కండ్లపల్లి పెద్ద చెరువు ఉప్పరీ పెట్ శివారు లో చెరువు కట్ట వర్షాల కారణంగా





వరద ప్రవాహం పెరిగి కట్ట పగుళ్లు ఏర్పడి తెగిపోయే ప్రమాదం ఏర్పడ్డది అని అట్టి కట్టను మరమ్మతులు చేసి బాగు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా వెళ్ళి పెద్ద చెరువు కట్టను పరిశీలించి, క్వాలిటీ కంట్రోల్,కన్స్ట్రక్షన్ ఎస్ ఈ లు బుచ్చిరెడ్డి, జగదీశ్వర్ లతో పోన్ లో మాట్లాడి కట్ట పరిశీలించాలని, సమస్యను పరిష్కరించాలని,త్వరిత గతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు.. చెరువు కట్ట శివారు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కండ్ల పల్లి చెరువు కట్ట పరిస్తితి తన దృష్టికి రాగా 27 లక్షలు మరమ్మత్తుల కోసం మంజూరు చేయటం జరిగిందనీ,గుత్తేదారు మధ్యలో పని ఆపడం కూడా ప్రధాన కారణంగా కనిపిస్తుందన్నారు.ఇంకా 7 లక్షల నిధులు ఉన్నాయనీఅధికారులు బాధ్యత తీసుకొని పని పూర్తి చేయలని కోరారు.ఎస్ ఈ , ఈఈ లతో పోన్ లో మాట్లాడి,హైదరాబాద్ లో ఇ ఎన్ సి దృష్టికి సైతం విషయాన్ని తీసుకెళ్తా అన్నారు.లోతట్టు ప్రాంత ప్రజలు కొంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే.వెంట నాయకులు అడువల లక్ష్మణ్, గుమ్మల అంజయ్య, జంబర్తి శంకర్, ఆరుముల్ల పవన్, జంబర్తి రాజ్ కుమార్,కూతురు రాజేష్,దుమాల రాజ్ కుమార్,ఏనుగుల భూమయ్య, కూతురు శేఖర్,ప్రవీణ్ రావు, పవన్,శ్రీనివాస్,క్రాంతి, గంగ పుత్ర సంఘం సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వెంకటస్వామి (కాక) చేసిన సేవలు మరవలేనివి

**(మొదటి పేజి తరువాయి)**

కాక వెంకటస్వామి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడనీ పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికే తన రాజకీయ జీవితాన్ని అంకితం చేశారన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారానికై నాటి ప్రధాని పీవీ నరసింహారావుని కలసి నిధులు సమకూర్చి వేలాది కార్మిక కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. హైదరాబాద్‌లో గుడిసెలలో నివసిస్తున్న సుమారు 70 వేల నిరుపేద కుటుంబాలకు గృహపట్టాలు మంజూరు చేయించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో ఎలాంటి విరాళాలు తీసుకోకుండా స్వంత నిధులతో అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిర్మాణానికి తోడ్పడిన అరుదైన నాయకుడు కాక వెంకటస్వామి అని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, మున్నూరు కాపు సంఘ పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష జ్వరం ఆ కుటుంబం పాలిట శాపంగా మారింది

**- చికిత్స పొందుతూ శారద మృతి - పన్నూరులో విషాదం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన చిందం శారద (38) సంవత్సరాల అనే వివాహిత విష జ్వరంతో ఆదివారం తెల్లవారు జామున హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు శారద విష జ్వరంతో బాధపడుతూ కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిట ల్‌లో చేరగా పది రోజుల నుంచి చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు భర్త శంకర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. మృతురాలికి ఒక కూతురు కలదు. మృతురాలు శారద మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శారద మృతి పట్ల మాజీ జెడ్పిటిసి మేదర బోయిన శారద - కుమార్ యాదవ్, గంట వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, పద్మ - తిరుపతి, పల్లె ప్రతిమ పివి రావు, మాజీ ఎంపీటీసీలు, ముత్యాల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్,చిందం మహేష్, మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, సిద్ధం మురళీకృష్ణ, ఇజ్జగిరి భూమన్న, నాగుల శ్రీనివాస్, పిట్టల రాజమౌళి, కుంట శ్యాం కుమార్ ,సిద్ధం రాము, పెరుమాండ్ల ప్రసాద్, కుంట సమ్మయ్య, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.



## స్థానిక సంస్థ ఎన్నికల్లో అభివృద్ధి ఎజెండాతో ముందుకు సాగాలి

**- బిజెపి కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**- బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ**

**సూర్య కోనరావుపేట**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట మండలం ధర్మారం లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అధ్యక్షత వహించారు.స్థానిక ఎన్నికల్లో పాల్గొనే జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ, పార్టీ అభ్యర్థులు ప్రజల మధ్యకు వెళ్లి అభివృద్ధి ఎజెండాను ప్రధానంగా తీసుకోవాలని నాయకులు సూచించారు. పార్టీ పాలు గ్రామాల నాయకులు తమ సూచనలు, సలహాలు తెలియజేయగా, వాటిని పరిగణనలోకి తీసుకొని భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో ప భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోల కృష్ణస్వామి, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టే రామచంద్రం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, పురుషోత్తం రావు, ఉపాధ్యక్షులు చింతల పరుశురాం, కార్యదర్శి వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్, దుర్గం తిరుపతి, వెలిశాల రవీందర్, రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జిన్నా అనిల్, అసరీ దేవరాజు, చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్, తాళ్లపల్లి సుమన్, యశోద రాజు, వెలిశాల రవీందర్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకోవాలి

**- కరింనగర్ విభాగ్ సంపర్క ప్రముఖ ఎన్నమనేని అశోక్ రావు**

**- ఇల్లంతకుంటలో ఘనంగా విజయ దశమి ఉత్సవం**

**సూర్య, ఇల్లంతకుంట**

భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకునేలా నేటి యువత భాగస్వామ్యం కావాలని కరీంనగర్ విభాగ్ సంపర్క్ ప్రముఖ ఎన్నమనేని అశోక్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య భవన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్స వాలల్లో భాగంగా ఆర్ ఏస్ ఏస్ వారు భారీగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం వైశ్య భవనం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన కరీంనగర్ విభాగ్ సంపర్క ప్రము ఖ్ ఇనమనేని అశోక్ రావు మాట్లాడుతూ రాష్ట్రీ య స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైం దన్నారు.2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. శతజ





యంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు, తిరుమలలో ఏడుకొండలను, రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించామన్నారు.వరదలు తుఫాను సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం,భారతదేశంతో పాకిస్తాన్ చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడిందన్నారు. ఆర్ఎస్ఎస్‌లో



తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారన్నారు.పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం, స్వదేశీ వస్తువులను వినియోగించడం, పర్యావ రణాన్ని పరిరక్షించడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం విషయాలను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో హరికృష్ణ రెడ్డి, జిల్లా సహ శారీరక్ ప్రముఖ్ ఎలిగేటి వంశీకృష్ణ, జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, శారీరక్ ప్రముఖ్ కంకటి శ్రీకాంత్,సంపర్క్ ప్రముఖ్ చల్ల సాగర్, సేవా ప్రముఖ్ బొల్లం ధనుంజయ్, బౌద్ధక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, నార్ల రాంకిషన్, ఈదుల రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల నిర్వాసితులు భారీగా తరలి రావాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




మధ్య మానేరు ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలకై సోమవారం రోజున జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చు టకు ముంపు గ్రామాల ప్రజలు రావాలని చల్ల బాలరాజు పిలుపునిచ్చారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చీర్లవంచ ఇతర గ్రామాల నిర్వాసితులకు రావలసిన నష్టపరిహారాలు ఇవ్వటంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందున ఇట్టి సమస్యను జిల్లా కలెక్టర్‌కు విన్నవిం చుటకై 6వ తేదీ సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు ముంపు గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చి ప్రజావాణి యందు తమ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో ముంపు గ్రామా ల ప్రజలు భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు.అనంతరం మంత్రి సీతక్క రాజన్న సిరిసిల్ల జిల్లాకు వస్తున్నందున వారికి మన సమస్యలను తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల సోమయ్య, తూర్పాటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పద్మశాలీల ఆడపడుచుకు ఒడి బియ్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



పద్మశాలీల ఆడ పడుచు పద్మా వతికి మొదటి ఒడిబియ్యాన్ని, పట్టు వస్త్రాలను పట్టణ పద్మశాలి సంఘం వారు సమర్పించారు.మేళ తాళాలతో మార్కండే య దేవాలయం నుండి పట్టు వస్త్రాలను ఒడి బియ్యాన్ని తీసుకెళ్లి వెంకటే శ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి సమర్పించారు.వెంకన్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం ఆండాలమ్మ వారికి ఒడి బియ్యం సమర్ధించే కార్యక్రమం జరిగింది.పద్మావతి అమ్మవారికి మొదటి ఒడిబియ్యం పట్టు వస్త్రాలను పట్టణ పద్మశాలి సంఘం తరఫున సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.పద్మశాలీల ఆడపడుచు పద్మావతి అమ్మవారికి సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం తరఫున పట్టు వస్త్రాలు,ఒడిబియ్యం సమర్పించారు. మార్కండే దేవాలయం నుండి మహిళలు,పురుషులు పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం, పండ్లు,పూలు తీసుకొని మేళ తాళాలతో వెంకటేశ్వర దేవాలయా నికి తరలి వెళ్లారు. దేవాలయంలో వేద పండితులు పట్టు వస్త్రాలను, ఒడి బియ్యాన్ని మొదటగా అండలమ్మ వారికి సమర్పించారు.అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## పల్లెలకు బస్సు సౌకర్య ట్రిప్పులు పెంచాలని రోడ్డు పై నిలబడి నిరసన

**సూర్య చందుర్తి.02**

చందుర్తి మండలం తిమ్మాపూర్, ఆశీరెడ్డి పల్లె, నర్సింగాపూర్ గ్రామాల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వేములవాడ-తిమ్మాపూర్ బస్సును మరో రెండు మూడు ట్రిప్పులు పెంచి పల్లె ప్రజల ప్రయాణ ఇబ్బధులు లేకుండా చేయాలనీ మూడపల్లిలో కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారి పై నిలబడి మండల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు బైరగోని రమేష్ మాట్లాడుతూ చందుర్తి మండలం లోని నర్సింగాపూర్, అనంతపల్లె, ఆసిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాలకు చెందిన విద్యార్థులకు మహిళలకు ప్రజలు మండల కేంద్రానికి వెళ్లి రావడానికి దూర ప్రాంతాల నుంచి సాయంత్రం వచ్చే ఈ గ్రామాల ప్రయాణికు లకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ ఇబ్బంది దృష్ట్యా ప్రభుత్వానికి డిపో మేనేజర్‌కి పలుమార్లు విన్నవించినప్పటికీ ప్రజల కష్టాలను తీర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అని చందుర్తి మండల కేంద్రానికి ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం 3 గంట లకు రెండు ట్రిప్పులు వేయాలి. అలాగే సాయంత్రం 6 గంటల తర్వాత కోరుట్ల వెళ్లే బస్సును వయ అనంతపల్లె, తిమ్మాపూర్ మీదుగా చందుర్తి నుండి వెళ్లే విధంగా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, డిపో మేనేజర్‌లకు నిరసన కార్యక్ర మంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపిల శంకర్, బొజ్జ దేవరాజ్, మహేందర్, ఎల్లారెడ్డి, శేఖర్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మండల అధ్యక్షుడి మాతృ మూర్తి కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత పంటి రామస్వామి తల్లి చింతపంటి మల్లవ్వ మర ణించగా ఆదివారం జరి గిన దిన కర్మలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని చింతపంటి మల్లవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం తదిత రులు పాల్గొన్నారు.

## పద్మశాలి సమాజసేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా చిందం వేణు గోపాల్**

**సూర్య బోయినపల్లి**



మండలంలోని కొత్తపేట గ్రామంలో శనివారం పద్మశాలి సమాజసేవ సంఘం సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చిందం వేణుగో పాల్, ప్రధాన కార్యదర్శి ద్యావనపల్లి నరేష్, ఉపాధ్యక్షులు ధూమ్ పెట్ రాములు, సంయు క్త కార్యదర్శి చిందం నరేష్, కోశాధికారి చిందం ఉమారాణి, కార్యనిర్వాహక సభ్యులు కృష్ణ హరి లక్ష్మీనారాయణ వినోద్ భూమయ్య వెంకటేశం ఫణీంద్ర సాగర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యు లు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి మా వంతు కృషి ఎల్లవేళలా చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని పంచశీల విజ్ఞాన కేంద్రంలో కాక గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకల ను జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసెల చంద్రమా ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాక బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని, కార్మిక శాఖ మంత్రిగా ఉండి కార్మికులకు పెన్షన్ ప్రవేశపెట్టారని, కాక చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో నాయకులు బిట్ల శివ, శ్రీనివాస్ కుమార్, బాలయ్య, అభిలాష్, సుదర్శన్, వికాస్ బాబు, రాజు, రమేష్, బాలు, రామచంద్రం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని విద్యా భారతి హై స్కూల్‌లో 2008-2009 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆది వారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ప్రస్తుత అనుభవాలను పంచుకు న్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో స్నేహితులు పదో తరతగతి వరకు కలిసి ఉంటారని, వారి బంధం విడదీ యలేనిదని అన్నారు. అనంతరం వారికి విద్యాబోధనలందించిన అప్పటి ఉపాధ్యాయులను షాలువతో సన్మానించి ప్రతి ఒక్కరు గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి గురువులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం

### - బోనాలు సమర్పించిన మహిళలు - భక్తులకు అన్నప్రసాద వితరణ
### - ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోనీ వేములకుర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘల అధ్వర్యంలోగత సవత్సరం క్రితం అలయనిర్మణం చేప్పాటారు.అదివారం సమిష్టికృషితో పెద్దమ్మ ఆలయ నిర్మాణం చేసి పలువురి మన్ననలు పొందుతూ ఆధ్యాత్మికంగా ముందుకు సాగుతు ఆదర్శంగా నిలుస్తున్నరు. గ్రామ శివారులోని వేములకుర్తి-బర్దిపుర్ ప్రదాన రహదారి ఎర్రబోడ ప్రాతం లో దాదాపు 35 సవత్సరల నాటి పెద్దమ్మ అలయం పాతది ఉండగా అదే స్దలం లో ముదిరాజ్ సంఘలు నిర్మాణం చేసిన అలయంలో వార్షికోత్సవం ఘణంగ జరిగింది ఉదయం మహిళలు భక్తులు ప్రత్యేక



పుజలు నిర్వహించారు.మహిళలు భోనాలు సమర్పించారు.అనతరం ఓడిబియ్యం సమర్పించారు. ముదిరాజ్ సంఘల అద్వర్యం అన్న ప్రసాద వితరణ జరిగింది.భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దమనుషులు రెడ్డవెన రాజు, రెడ్డవెన గంగరాజం,చొప్పరి లక్ష్మన్న, రెడ్డవెన తుక్కన మహిళలు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో బీజేపీ అభ్యర్థులకి మద్దతు కోరిన బీజేపీ గ్రామ నాయకులు

**సూర్య కొడిమ్యాల**



నాచుపల్లి గ్రామంలో పద్మశాలి సేవ సంఘం మాస సమావేశం సిరిసిల్ల సురేష్ సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించగ, నాచుపల్లి గ్రామంలో స్థానిక సంస్థల రిజర్వేషను SC(జనరల్) కేటాయించిన్నదున, గ్రామంలో బీజేపీ నాయకులు తాండ్రల బాబు, గుంటుక అంజి, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు బట్టు కిషోర్‌లు, స్థానిక పద్మశాలి సేవ సంఘంలో పద్మ శాలి సేవ సంఘ సభ్యులని కలిసి బీజేపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకి గెలుపు కోసం మద్దతుగా నిలవాలని కొరారు.ఈ సంద ర్భంగా సంఘం సభ్యులు గ్రామంలో అభివృద్ధి చేసే వారికీ మద్దతుగా నిలుస్తామని సంఘం సమావేశంలో పాల్గొన్న సభ్యులు బీజేపీ గ్రామ నాయకులకి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమం వీర బత్తిని శ్రీనివాస్, శంకర్,దశరథం,మురళి, రమేష్, గంగాధర్, సుకుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే ఉరితీయాలి

**సూర్య కోరుట్ల టౌన్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చితూరు జిల్లాలోని ఓ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం యావత్ దళిత జాతికే అవమానం చేసినట్టు అని అలాంటి ప్రపంచ మేధావి



విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కోరుట్ల పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూజించాలి కానీ అవమానించడం సరికాదన్నారు. మూరులు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని గుర్తించి కఠినంగా శిక్షించితే ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కావని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక దళితులపై అంబేద్కర్ విగ్రహా లపై దాడులు జరుగుతున్నాయని ఆ ప్రభుత్వానికి దళితులు తగిన గుణ పాఠం చెప్పాలని కోరారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఎంతటి వాడైనా వానిని ఉరితీయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్,రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్,బద్ది మురళి,మోర్తాడు లక్ష్మీనారాయణ, ఇంద్రాల హరీష్,గోరుమంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, దేవయ్య,ఉయ్యాల శేఖర్,మేకల గంగాధర్,మైస నవీన్,ఉయ్యాల విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలింపు

### - అడ్డుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం లోని పెంబట్ల గ్రామ శివారులో ఆదివారం అనుమతులు లేకుండా నిబంధనల విరుద్ధంగా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తుండగా రెవిన్యూ,



పోలీస్ అధికారులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత కొద్ది రోజులుగా గ్రామ శివారులోని పెద్దమ్మ గుడి వద్ద గుట్ట నుండి కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టను తవ్వి మట్టిని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఒకసారి ప్రోక్లైన్లు, జెసిబిల సహాయంతో మట్టిని తవ్వి ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలకు మట్టిని విక్రయిస్తున్నారని సమాచారం మేరకు రెవిన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలించవద్దని హెచ్చరించి వదిలిపెట్టినట్లు సమాచారం. కాగా మరోసారి ఆదివారం సెలవు సందర్భంగా అధికారులు అందుబాటులో ఉండరానే కారణంగా మరోసారి జెసిబిల సహాయంతో ట్రాక్టర్లు టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తుండగా సమాచారం అందుకున్న రెవిన్యూ అధికారులు పోలీసుల సహాయంతో సంఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను నిలుపుదల చేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదని తహాసిల్దార్ వహీదుద్దీన్ పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వాహనాలు సీజ్ చేయబడునని హెచ్చరించారు.

## కాకా ఆశయాల కోసం ప్రతి ఒకరు కృషి చేయాలి

### - కోరుట్లలో ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కాకా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఆదివారం గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతి సందర్భంగా కోరు



ట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను సీనియర్ జర్నలిస్ట్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయాల్లో అనేక పదవులను చేపట్టి,దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆయన చేసిన సేవలను ఎప్పటికీ ప్రజలు మర్చిపోరన్నారు.ఆయన చూపిన మార్గంలోనే ప్రస్తుత రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళీధర్, ఇంద్రాల హరీష్, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్, గోరువంతుల సత్తయ్య, దేవయ్య, ఉయ్యాల శేఖర్, మైస నవీన్, ఉయ్యాల విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## యువకుడిపై దాడి చేసిన రౌడీషీటర్ అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణం లోని విద్యానగర్లో ఈ నెల 3న కాసెట్టి శ్రీధర్‌పై దాడి చేసి గాయపరిచిన రౌడీ షీటర్ జువ్వాడి దీక్షిత్ ను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. రౌడీషీటర్ విద్యానగర్ రామాలయం దగ్గర గొడవకు దిగుతూ దాడి చేసి గాయపరిచినట్టు కాసెట్టి శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్.ఐ సుప్రియ రౌడీ షీటర్ జువ్వాడి దీక్షిత్‌పై కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేసినట్లు వివరించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండలంలో లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన నల్ల కిషన్ అనే వ్యక్తి హార్ట్ స్ట్రోక్ తో అకస్మాత్తుగా మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం కరీంనగర్ పట్టభద్రుల మాజీ



ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్ర రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, ఉప్పు మహేష్, ఆశాది హరీష్ తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**సూర్య మల్యాల**

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన వూకంటి శ్రీపాల్ రెడ్డి 47 సంవత్సరాల ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం 9:30 సమయంలో అదే గ్రామానికి.



చెందిన మిరియాల అవంతి వ్యవసాయ కరెంటు మోటార్ రిపేరు కోసం ఫోన్ చేయగా రిపేరు చేయుటకు వ్యవసాయ బావి వద్దకు వెళ్ల రిపేర్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. స్థానికులు పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య వూకంటి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేపడుతున్నట్ట ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల అర్బన్**

తల్లితండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకూ, కోడళ్లకూ తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహిం చారు.ఆదివారం జిల్లా



కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల, సారం గపూర్, ధర్మపురి, గొల్లపల్లి మండలాలకు చెందిన కొడుకులు, కోడళ్ళను వృద్ధ తల్లి దండ్రుల అభ్యర్థనపై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా నిరాదరిస్తే రెవిన్యూ డివిజనల్ అధికారి వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఆరు నెలలకు పైగా జైలుశిక్ష వేస్తారని, తల్లి దండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వాటిని తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హరి అశోక్ కుమార్ హెచ్చరించడంతో ఒప్పంద పత్రాలు వ్రాసిచ్చి వెంట తీసుకెళ్లారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 6 అక్టోబర్ 2025


# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.



జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధల ను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు.కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిడెంట్ లు ప్రకాష్, కేవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## గోపాల మిత్రుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గ్రామాల్లో పాడిపశువుల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న గోపాల మిత్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి గోపాలమిత్ర సంఘం గౌరవ అధ్యక్షుడు వునుకొండ శ్రీధర్ పటేల్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపాలమిత్రులను పశుసంవర్ధకశాఖలో విలీనం చేయాలనీ, సర్వీసును రెగ్యులరైజ్ చేయాలన్నారు. కనీస వేతనాన్ని రూ.24వేలకు పెంచి, ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. గోపాలమిత్రుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే విజయరమణారావు సానుకూలంగా స్పందించారు. సంబంధిత మంత్రితో మాట్లాడి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని గోపాలమిత్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మీసాల తిరుపతి, ఉపాధ్యక్షుడు మంద మల్లేష్, కోశాధికారి పంజాల సురేష్, కార్యదర్శి శ్రీపతి మహేష్, సూపర్వైజరులు ఎండి జానీ, రాఘువాల్గొన్నారు.

## గురు బ్రహ్మ అవార్డ్ అందుకున్న సత్య ప్రకాశ్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న సర్కార్ బడి పంతులు (ఆంగ్లం)కూరపాటి సత్య ప్రకాశ్ రావు కరీంనగర్ కు చెందిన జి ఆర్ ఎస్ గురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఇండియా అనే స్వచంద సంస్థ వారు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుబ్రహ్మ అవార్డు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు గంగారపు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయ వృత్తి తో పాటు పలు సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తిస్తూ వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సత్య ప్రకాశ్ రావు ఆపదలో ఉన్న వారికి ఇప్పటి వరకు 26 సార్లు రక్త దానం చేయడంతో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు.సత్య ప్రకాశ్ రావు కు అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత,ఉపాధ్యాయ బృందం, తారుపల్లీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి ,ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాస్, డి.ఎల్లయ్య, సుమన్ బంధుమిత్రులు, స్నేహితులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటస్వామి సేవలు మరువలేనివి

**- ఎమ్మెల్యే విజయరమణా రావు**

**- ఘనంగా కాకా జయంతి వేడుకలు**

**సూర్య- సుల్తానాబాద్**



తెలంగాణ ప్రజలకు కాకా అందించిన సేవలు మరువలేనివి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఆదివారం మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 96 వ జయంతిని పురస్కరి ంచుకొని పట్టణ కేంద్రంలోని వెంకట స్వామి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజభీంకార్ జగన్, వేగోలం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, కోడి కనుకయ్య, అమిరిశెట్టి తిరుపతి, సజ్జద్, గాదాసు రవి, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, శంకర్ , ఆరేపల్లి రాహుల్ తోపాటు కాకా అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా సత్యనారాయణ

**సూర్య- సుల్తానాబాద్**




జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా బొల్లి సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని వాగేశ్వరి డిగ్రీ,పీజీ కళాశాలలో గురుస్ స్టూడెం ట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా జాతీయ, రాష్ట్రస్థాయిలో విశిష్ట సేవలు అందించిన సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బొల్లి సత్యనారాయణను గురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా చైర్మన్,జాతీయ అధ్యక్షుడు గంగారపు మల్లేశం తో పాటు సంస్థ ప్రతినిధులు, ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్ సంస్థ ప్రతినిధులకు బొల్లి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి కింద నిలిచిన వర్షపు నీరు

**- రాకపోకలకు అంతరాయం**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామ రైల్వే అండర్ బ్రిడ్జి లో వర్షపు నీళ్లు చేరుకొ ని నిండడంతో పెద్దపల్లి జిల్లా కేంద్ర ం నుండి కొత్తపల్లి ఓదెల, పోత్కపల్లి ఓదెల మండల గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయినాయి. కాల్వ శ్రీరాంపూర్ మండల గ్రామానికి చెందిన ట్రాక్టర్ రైల్వే అండర్ బ్రిడ్జి లో చిక్కిపోయింది. గ్రామ ప్రజలు అత్యవసర సేవలు ఎలా అని వాపోయా రు. రైల్వే అండర్ బ్రిడ్జిలో నీరు చేరడంతో వాహనదారులకు దారి లేక పోవడంతో గురవుతున్నారు.

## కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా అన్న దానం

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాక వెంకటస్వామి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం , అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాత్తురి రవి మాట్లాడుతూ కాకా సేవలు బడుగు బలహీన వర్గాల కోసం, సింగరేణి, NTPCల నష్టాలలో వుంటే 400కోట్లు తెచ్చి సంస్థను కార్మికులకు ఆదుకున్న వ్యక్తి ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లు మాటూరి రవి,సాతూరి రవి, సీనియర్ నాయకులు,వంగ రవిందర్,పల్కల సాగర్ రెడ్డి, రవిందర్ రెడ్డి,హరీష్,సదయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలో నూత నంగా ఏర్పాటు చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ను ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్ట్ లకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు తప్పకుండా అందుతాయని అన్నారు. ఏండ్ల తరబడి ఉన్న సమస్యలను తొందర్లోనే పరిష్కారం అవుతా యని తెలిపారు. పాత్రికేయుల సంక్షేమం,ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం కొత్తగా ఏర్పాటైన కార్యవర్గంను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సినీయర్ న్యాయవాది ఉప్పు రాజు, కాంగ్రెస్ నాయకులు భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అమెరిశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ లు కొట్టె సదానందం, రాజేందర్, అంకరి ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, బెజ్జంకి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులు ఆర్మూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ గౌడ్, మర్రి సతీష్ రెడ్డి, కొయ్యడ తిరుపతి, మాచర్ల వంశీ క్రిష్ణ, తూర్పాటి శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, సాబీర్ పాషా, సంకె రాజు, నాగిశెట్టి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పంచాయతీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం తెలిపారు. ప్రజలు వినతి పత్రాలు సమర్పించేందుకు కలెక్టరేట్ కు రావద్దని ఈ సందర్భంగా సూచించారు.

## రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్కా రాజేశ్వరరావు–సుజాత లను ఆదివారం మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు. కరీంనగర్ కెమిస్ట్రీ భవన్ లో జరిగిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు కొప్పుల రవీందర్ రావు–అనిత పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య, వేములవాడ



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలో ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్ద పీట వేసేలా బీసీ రిజర్వేషన్లు కల్పించారని,తద్వారా అనేక మంది బలహీన వర్గాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు.రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సి ఎస్టీలు ఎదురు చూసిన వర్గీకరణ అమలు చేసారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చెప్పూ ముందుకు పోవలన్నారు.కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు. అంద రికి తప్పకుండా అవకాశాలు వస్తాయని రానున్న ఇంకో 10 సంవత్సరాల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు.కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీక రిస్తూ ముందుకు పోతామన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉండాలన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు. ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ సేవాదళ్ కార్యవర్గాల నియామకం

సూర్య, హుజూరాబాద్



కాంగ్రెస్ సేవాదళ్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యవర్గాలను ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు సమక్షంలో నియమించినట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు, హుజురాబాద్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి లు తెలిపారు. హుజురాబాద్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులుగా పూదరి కృష్ణ, జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బండి పవన్, జమ్మికుంట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాచపల్లి రాజ్ కుమార్, వీణవంక కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఆవాల రామకృష్ణ, ఇల్లంతకుంట కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గంధం రవీందర్, కమలాపూర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శనిగరపు రమేష్ కుమార్‌లుగా నియమించినట్లు వారు తెలిపారు.

## అశ్రునయనాల మధ్య బక్కా రెడ్డి అంత్యక్రియలు

### - పాడే మోసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

సూర్య, హుజూరాబాద్ రూరల్



అనారోగ్యంతో మృతి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు పడిదం బక్కారెడ్డి (78) అంత్యక్రియలు ఆదివారం ఆయన స్వగ్రామం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో కుటుంబ సభ్యుల, అభిమానుల అశ్రునయనాల మధ్య జరిగాయి. అనారోగ్యానికి గురై కరీంనగర్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆదివారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీ కాంతారావు, మాజీ ఎంపిపి వి. సరోజినీ దేవి, హుజురాబాద్ నియోజకవర్గం వి. ప్రణవ్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు డాక్టర్ ఐలయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు చొల్లేటి కిషన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల విజయ రెడ్డి, న్యాయవాది భగవాన్ రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, బెల్లి రాజయ్య, విజయేందర్ రెడ్డి, నూర్పుల్లా, ఉప్పు శ్రీనివాస్ పటేల్, వీరసేనా రెడ్డి, రాముల కుమార్, తూర్పాటి రాజు, పోరెడ్డి కిషన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి లతో పాటు వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. భార్య ప్రభావతి రెడ్డి, ఆయన కుమారుల, కుమార్తెలతో ఆయనతో తమకు గల అనుబంధాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు.అంతిమ యాత్ర గ్రామ వీధుల గుండా వెళ్తున్నప్పుడు గ్రామ ప్రజలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. కాగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బక్కారెడ్డి పాడేమోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



## యువత చెడు మార్గాల్లో ప్రయాణించొద్దు

### - ఆటల్లో రాణించాలి - నార్కోటిక్ ఎస్పీ అధికారి భూక్యా రాంరెడ్డి

సూర్య, వీర్నపల్లి



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చగారి రాకేష్ గౌడ్ రైజింగ్ స్టార్ యూత్ కి వాలీబాల్ నెట్ వాలీబాల్ ను నార్కోటిక్ ఎస్పీ రాంరెడ్డి చేతుల మీదగా బహూకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు వీడి విద్యావైపు వెళ్లాలని విద్యా విప్లవం తీసుకురావాలని యువతకు సూచించారు. సమయాన్ని వృథా చెయ్యకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధూమ నాయక్ ట్రస్ట్ చైర్ పర్సన్ విజయ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చగారి రాకేష్ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, ఎన్సై వేముల లక్ష్మన్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, మానువాడ భూమయ్య, మల్యాల నరేశ్ కుమార్, సంకటి అజయ్ కుమార్, మానువాడ ప్రశాంత్, డాక్టర్ మహిపాల్, ఏఎంసీ డైరెక్టర్ సంతోష్ నాయక్, ప్రకాష్ నాయక్, రైజింగ్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ మాం కాళి మహిపాల్, నగరపు దేవేందర్, నలిమేటి నాగరాజు, సుజాత, న్యాత వినోద్, శేఖర్, దిలీప్, మహంకాళి సంతోష్, జుట్టు సురేష్, రాజు, బాల కిషన్, ఉపేందర్, మైకేల్, చంద్రకాంత్, ప్రశాంత్, అనిల్, రాజయ్య, సగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా గజ్జెల రాజశేఖర్ గౌడ్ నియామకం

సూర్య, ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వల్లంపట్ల గ్రామానికి చెందిన గజ్జెల రాజశేఖర్ గౌడ్‌ను నియమిస్తూ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చిదురు గోవర్ధన్ గౌడ్ నియమించి. ఆదివారం నియామక పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గజ్జెల రాజశేఖర్ గౌడ్ సామాజిక వర్గ ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ వచ్చినందున తమ సేవలను గుర్తించి నియామకం చేపట్టినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో గౌడ వర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవన నిర్మాణం తదితర అంశాల్లో సంఘం బలోపేతానికి మరింత కృషి చేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య, గంభీరావుపేట

గంభీరావుపేట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థుల సమ్మేళనం దత్త సాయి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనాటి విద్యార్థులంతా ఒకే చోట కలిసి జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు పొన్నశావపై ఏడుకొండల స్వామి

సూర్య, సిరిసిల్ల టౌన్

శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆండాలమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.సిరిసిల్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతుండగా దేవస్థానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో మహిళలు భారీగా తరలి వచ్చి ఆండాలమ్మ వారికి ఒడిబియ్యాన్ని సమర్పించారు.అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు.భక్తులు భారీగా తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నేడు సాయంత్రం పొన్నశావపై ఏడుకొండలవాడు ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ మారుతి రావు తెలిపారు.

## కాకా జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని



కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్ దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జి.వెంకట స్వామి (కాకా) జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాకా విగ్రహానికి రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత స్థానంలో సేవలు అందించిన కాకా వెంకటస్వామి ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్దాం అని అన్నారు.

## అదుపు తప్పిన కారు...

సూర్య, సెంటినరీ కాలనీ



సెంటినరీ కాలనీలోని ఎస్ & పీసీ కార్యాలయం, శివాలయం ఎదురుగా ఆదివారం ఉదయం కారు అదుపు తప్పింది. ఏకో పార్క్ చెరువు కట్టను ఢీ కొట్టి ఆగిపోయింది. కారు ప్రమాదంలో ఎవ్వరు గాయపడలేదని తెలిసింది. జేసీబీ సహాయంతో కారును పైకి తీశారు.

## ఆర్థిక సహాయం అందజేత

సూర్య, గొల్లపల్లి



మండలం లోని రాఘవ పట్నం గ్రామానికి చెందిన కోమల్ల హన్మంతు ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతు మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున రాఘవపట్నం,గంగదేవి పల్లి గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు యువకులు గ్రామ పెద్దలు తోచిన విధంగా విరాళాల రూపంగా 26,500 రూపాయలు జమచేసి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోలకాని జెలందర్,ఆర్.జి.పి.సేవా సమితి గ్రూప్ అడ్మిన్ కాళ్ళ రమేష్, శ్రీపతుల శంకరయ్య,ఎలవేణి జలపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

సూర్య, మల్లాపూర్



ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. పంట చేతికంది రోజులు గడుస్తున్న ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు నష్టపోతున్నారని వర్షాలు కురుస్తుండంతో భయాందోళనతో రైతులు దళారుల వైపు చూసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇదే అదునుగా తీసుకుని గిట్టుబాటు ధర లేకుండానే కొనుగోళ్లు జరుగుతాయని పూర్తిస్థాయిలో రైతులు నష్టపోకముందే ప్రభు త్వం స్పందించాలని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

సూర్య, గంభీరావుపేట




ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఆదివారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.గంభీరావుపేట మండలం ముచర్ల గ్రామానికి చెందిన కోల సతీష్ (35) గల్ఫ్ వెళ్లి నాలుగు సంవత్సరాల క్రితం తిరిగి వచ్చి,కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.గత కొంతకాలంగా మద్యానికి బానిసై మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు సతీష్‌కు భార్య జ్యోతి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

# నాలుగు "ఉద్యోగాలు" సాధించిన "గోనె అనూష"

## - గ్రూప్ 2 లో చేనేత జౌళి శాఖలో ఏడిఓగా ఉద్యోగం
## - భర్త శివరాం సహకారం మరువలేనిది... - గోనె అనూష...

**సూర్య, రామడుగు**

"మహిళలు వంటింటికే పరిమితం"అన్న సూక్తిని తిరోగమన దిశలోకి తీసుకు వెళ్ళింది అనూష. నేటి సమాజంలో శాస్త్ర సాంకేతిక రంగాలతో పురుషులతోపాటు మహిళలు ఏ రంగంలో చూసిన ముందు వరుసలో ఉన్నారు. ఇందుకు సాక్ష్యమే రామడుగు మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించి ఔరా అనిపిస్తుంది.. వివరాలలోకి వెళితే రామడుగు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోనె శివరాం సతీమణి గోనె అనూషఇటీవల ప్రభుత్వంప్రకటించిన గ్రూప్ 2 ఫలితాలలో చేనేత జౌళి శాఖలో అసిస్టెంట్ దెవలప్మెంట్ ఆఫీసర్గా ఉద్యోగానికి ఎంపికైంది.. రామడుగు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోనె శివరాంతో అను



షకు2015లో వివాహం జరిగింది. వివాహం అనంతరం2018 గ్రూప్4లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించింది. 2024లో సీనియర్ అసిస్టెంట్ గాప్రమోషన్ పొంది ప్రస్తుతం మంథని నీటి శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారు. 2018లో పంచాయతీ సెక్రటరీగా, 2019లో హైకోర్టు జూనియర్ అసిస్టెంట్గా, 2024 గ్రూప్ 4లో మళ్లీ జూనియర్ అసిస్టెంట్ గా (2025), ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో చేనేత చేనేత జౌళి శాఖలో అసిస్టెంట్ దెవలప్మెంట్ ఆఫీసర్ హ్యాండ్లూమ్గా ఉద్యోగం సాధించింది. భర్త ఉపాధ్యాయుడు శివరాం సహకారంతో అతని మార్గనిర్దేశంలో చదివి గ్రూప్ 2 సాధించింది. పట్టుదలతో కష్టపడితే అసాధ్యం అంటూ ఏదీ లేదు అని నిరూపించింది అనూష. 2018 నుండి 2025 వరకు ఒకపక్క ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూనే ప్రభుత్వం నిర్వహిస్తున్న నోటిఫికేషన్లు ఏ ఒక్కటి వదిలిపెట్టకుండాజిల్లా స్థాయిలో చేనేత జౌళి శాఖలో ఏడిఓగా ఉద్యోగానికి ఎంపికై నాలుగు ఉద్యోగాలను సాధించిన ఘనత గోనె అనూషకు దక్కింది. మరి ఇంతటి ఘనత సాధించిన అనూష సహకారం అందించిన భర్త శివరాంలను మనము అభినందించాల్సిందే.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం

**సూర్య, ఇల్లందకుంట**



భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి నేతృత్వంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందకుంట జడ్పీటీసీ ప్రభారీ ఆకుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసిలను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల ప్రజలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీగా, జడ్పిటిసిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో మనం మరింత కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకొని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, ఎంపీ ఈటెల రాజేందర్ లకి కానుకగా ఇవ్వాలని దిశ నిర్దేశం చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్, అంతం ఎల్లారెడ్డి, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి,ఉప్పు దుర్గయ్య, జంగం సమ్మయ్య, జోడు సంపత్, బండి రమేష్,ఇంగ్లే రమేష్, పలకల కిషన్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, జలపతి, శ్రీధర్,చదువు సాయిరెడ్డి, గొర్రె ఓదెలు, తిప్పరబోయిన సమ్మయ్య,శ్రీరాముల రమేష్, మద్దూరి మల్లేష్, ఏనుగు సురేందర్ రెడ్డి, రాజా అంఖుషవాలి, మొత్కూరి మహేష్, రవీందర్, రాయమల్లు, స్వామి దాస్, మాదాసు మొగిలి, శానబోయిన శ్రీనివాస్, రామ్ శివ, రవి పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి రద్దు

### - మండల తహసీల్దార్ అంబటి రజిత

**సూర్య, గంగాధర**



స్థానిక ఎన్నికల కోడ్ తో సోమవారం నిర్వహించే ప్రజావాణి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రద్దు అయినట్లు గంగాధర తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి ఎన్నికలు ముగిసే వరకు రద్దువుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్

**సూర్య, రామడుగు**



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మాంటిసోరి పాఠశాల భాగ్యనగర్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీకాంత్ రావు,జె. శరత్ చంద్ర, ఏ.మంజుశ్రీ, కే.ఉజ్వల,ఏ.లక్ష్మి, ఎస్.వనజ, వి.నాగయ్య, వై అశోక్, సిహెచ్.ప్రతిభారాణిలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, రాళ్ల బండి శశికళ, శంకర ప్రసాద్ రెడ్డి, వేల్పుల శశికళ, బాల కృష్ణ రావు, జే విమల, పిఎస్ మోహన్ రెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, జాడి బాల్రెడ్డి, వి. మహిపాల్ రెడ్డి, గుండోని రామచంద్రం,సిహెచ్ నాగేశ్వరరావు, కే తిరుపతి, కే కరుణాకర్ రెడ్డి,ఏ వేణుగోపాల్, పి.సంగీతా రెడ్డిపాల్గొన్నారు.

## ఘనంగా వెంకట స్వామి జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మాజీ మంత్రి, స్వర్గీయ గడ్డం వెంకట స్వామి 96వ జయంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత,మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, నాయకులు పాల్గొన్నారు.

## సందడిగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని నవ భారతి విద్యాలయంలో 2008-09లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల రోజులలో జరిగిన మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి తమ బాల్య స్నేహితులతో కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులతో తమకున్నా బంధాన్ని గుర్తు చేసుకొని వారిని సన్మానించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రెడ్డి, అధ్యాపకులు నేపాల్, రమేష్, మధుకర్, సంపత్, రవీందర్, బిక్షపతి, మధుకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు రేకులు విరాళంగా అందజేసిన మంగపేట పంచాయతీ కార్యదర్శి

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం మంగపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మల్యాల అఖిల్ తిమ్మాపూర్లోని గోశాలకు 30వేల విలువ గల రేకులు విరాళం ఇచ్చినట్లు తెలిపారు. తన తాతయ్య మల్యాల లింగయ్య జ్ఞాపకార్థం గంగాధర మండల ఎంపిడివో దమ్మని రాము చేతుల మీదుగా గోశాల నిర్వాహకులకు అందించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా దాత తండ్రి మల్యాల శంకర్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ గౌరీ రమేష్, కార్య దర్శి జిల్లెల లచ్చయ్య, గోశాల నిర్వాహకులు సీపెల్లి రాంగోపాలచారి, సీపెల్లి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కలెక్టరేట్లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి పథంలో నడుస్తుంది


**సూర్య, కరీంనగర్ టౌన్**



ఆర్టీసీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, మాజీ బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ విలీన హామీని నెరవేర్చకపోగా, ఉద్యోగులను ఏడిపించిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల సేవలను మెరుగుపరచడానికే కొద్దిగా ఛార్జీలు పెంచిందని తెలిపారు. ఇప్పుడు కవితకు ఆర్టీసీపై కపట ప్రేమ చూపే అర్హత లేదని, జాగృతి పేరుతో రాజకీయాలు చేయడం సరైందికాదని అజీమ్ విమర్శించారు.

## అనుమానాస్పదంగా గడ్డివాము దగ్ధం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ లో పశువుల మేత కోసం ఉంచిన గడ్డివాము ఆదివారం అనుమానాస్పదంగా దగ్ధమైంది. వివరాలలోకి వెళితే... మామిండ్లవాడకు చెందిన ఎండి. హమీద్ తన పశువుల కోసం గడ్డిని కొనుగోలు చేసి భద్రపరుచుకున్నాడు. కాగా ఆదివారం గడ్డివాములో మంటలు రావడంతో గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆర్పారు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పంటించి ఉండవచ్చని, దీనివల్ల తనకు 15,000 రూపాయల నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా రామకృష్ణ

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ సేవాదళ్ హుజురాబాద్ నియోజకవర్గం కార్యవర్గాలను నియమించినట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నరేద్ల వినోద్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులుగా ఆవాల రామకృష్ణ నియమితులయ్యారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దల జితేందర్ ఉత్తర్వుల మేరకు వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ ప్రణవ్ బాబు, జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో ఇల్లందకుంట మండలంలో 9 ఎంపిటిసి, 18 సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ప్రతి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎలాంటి బేషజాలు లేకుండా కలిసికట్టుగా పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారి గెలుపుకై అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు చుక్క రంజిత్, కనుమల్ల గణపతి, సరిగొమ్ముల వెంకటేష్, మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కలాలి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మోటపోతుల ఐలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోర్టు ఏం చెబుతుందోనని ఉత్కంఠ....!!

## - రిజర్వేషన్లు మారితే ఛాన్స్... ఉంటుందా...? లేదా...?

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా...? జరగవా...?? ఈ విషయంలో కోర్టు ఏం చెప్తుందో ననీ రాష్ట్రవ్యాప్తంగా పదవుల కోసం పోటి పడుతున్న ఆశావాహులు "ఉత్కంఠ" గా ఎదురుచూస్తున్నారు. 2024 ఫిబ్రవరి 2వ తేదితో స్థానిక సంస్థల పాలకవర్గం పదవికాలం ముగియడంతో అప్పటి నుండి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని భావించినప్పటికి ఎప్పటికప్పుడు వాయిదా పడుతూనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గాలి వీయడంతో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికాంలోకి వచ్చిన తర్వాత వివిధ కారణాలతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చింది. దాంతో కొంత మంది కోర్టును ఆశ్రయించడంతో కోర్టు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని హుకుం జారీ చేసింది. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధం అయింది. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు




కల్పిస్తూ జీవో విడుదల చేసింది. జీవో ప్రకారమే ఎన్నికలకు వెళ్తామని ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం తెలియజే యడంతో ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అయింది. కాగా రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు కల్పించడం సరికాదని, దీనిపై పలువురు హైకోర్టుకు వెళ్లగా రాజ్యాంగబద్ధంగా నడుచుకోకుండా ఎందుకు ప్రభుత్వం తొందర పడుతుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈనెల 8న ఈ విషయం పై విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. సిరిసిల్ల జిల్లాకు చెందిన వంగ మహేందర్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లగా ఈనెల 7న విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. సోమవారం సుప్రీంకోర్టు, మంగళవారం హైకోర్టులలో 42 శాతం రిజర్వేషన్లపై విచారణలు ఉండడంతో ఎన్నికల్లో పోటి చేద్దామని భావిస్తున్న వివిధ పార్టీలకు చెందిన ఆశవాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సుప్రీంకోర్టు రేపే తీర్పు చెబుతుందా...? లేక వాయిదా వేస్తుందా...? మంగళవారం హైకోర్టు ఎలాంటి తీర్పునిస్తుందో...? అన్న మీమాంస రాజకీయ ఆశావాహుల్లో తీవ్రంగా మెదులుతుంది. రాజ్యాంగబద్ధంగా లేని జీవోను కోర్టు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని, గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కోర్టు నిర్దాక్షిణ్యంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని, అప్పటి ప్రభుత్వాలకు ఆదేశించిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అదే గనుక ఇప్పుడు జరిగితే ఇప్పుడున్న రిజర్వేషన్లు మారుతాయని, తిరిగి నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల శాతం తగ్గిస్తే మళ్లీ గ్రామాలలో కొత్త రిజర్వేషన్లు ప్రకటిస్తారు. దీంతో ఇప్పుడు ఉన్న రిజర్వేషన్ల ప్రకారం ఉన్న లిస్టులు మారుతాయని భావిస్తున్నారు. ఎలాగైనా ఎన్నికల్లో అవకాశం వస్తే నిలుచోని గెలవాలని భావించే రాజకీయ నాయకులు కోర్టు తీర్పు ఎలా వస్తుందో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. కోర్టు తీర్పు వల్ల మారే రిజర్వేషన్ల శాతంతో ఎవరికి నష్టం.... ఎవరికి లాభం.... అనే అంశాలపై గ్రామాల్లో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి.

# ఎంబిబిఎస్ సాధించిన స్పందనను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## - నార్కోటిక్ ఎస్పి భూక్యా రాంరెడ్డి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఇటీవల నీట్ లో ఉత్తీర్ణత సాధించి తొలి రౌండ్ లోనే ఎంబిబిఎస్ సీటు పొందిన నలిమేటి నాగరాజు సుజాత కుమార్తె కుమారి నలిమేటి స్పందన ను నార్కోటిక్ ఎస్పి భూక్యా రాంరెడ్డి,ధూమా నాయక్ ట్రస్ట్ చైర్ పర్సన్ భూక్యా విజయ కలిసి స్పందనకు శాలువాలతో ఘనంగా సన్మానించారు . నార్కోటిక్ ఎస్పీ భూక్యా రాంరెడ్డి మాట్లాడుతూ స్పందనను స్ఫూర్తి తీసుకొని యువత పోటీ ప్రపంచంలో గెలవాలన్నారు. గర్జనపల్లి గ్రామాన్ని పతాక స్థాయిలో నిలబెట్టింది అన్నారు. ఇంకా ముందు ముందు కూడా గొప్ప గొప్ప విజయాలు సాధించాలి అని అభినందించారు. వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. తదనంతరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చగారి రాకేష్ గౌడ్ రైజింగ్ స్టార్ యూత్ కి వాలీబాల్ నెట్ వాలీబాల్ ను ఎస్పీ రాంరెడ్డి సార్ చేతుల మీదగా బహూకరించాడు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ ఎస్పి భూక్యా రాంరెడ్డి , ధూమ నాయక్ ట్రస్ట్ చైర్ పర్సన్ విజయ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చగారి రాకేష్ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, ఎస్సై వేముల లక్ష్మన్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, మానువాడ భూమయ్య, మల్యాల నరేశ్ కుమార్, సంకటి అజయ్ కుమార్, మానువాడ ప్రశాంత్, డాక్టర్ మహిపాల్ , ఏఎంసీ డైరెక్టర్ సంతోష్ నాయ క్, ప్రకాష్ నాయక్, రైజింగ్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ మాంకాళి మహిపాల్, నగరపు దేవేందర్, నలిమేటి నాగరాజు, సుజాత, న్యాత వినోద్, శేఖర్, దిలీప్, మహంకాళి సంతోష్, జుట్టు సురేష్, రాజు , బాలకిషన్, ఉపేందర్, మైకేల్, చంద్రకాంత్, ప్రశాంత్, అనిల్, రాజయ్య, నగేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో దొడ్డి దారిన బీజేపీ అధికారంలోకి వస్తుంది

## - దేశ వ్యాప్తంగా ఓటు చోరీ పై రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం చేపట్టాం


## - సంతకాల సేకరణ ద్వారా ప్రతి డివిజన్ నుండి ప్రజల అభిప్రాయాలు సేకరిస్తాం

## - ఈ నెల 17 లోపల అన్ని డివిజన్లలో సంతకాల సేకరణ జరుగుతుంది

## - సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

దేశ వ్యాప్తంగా నమోదు చేసుకున్న దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం కళ్లు తెరవాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఇందిరా చౌక్ వద్ద కొత్త 64 వ డివిజన్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఓటు చోరీని అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 17 తారీఖు లోపల అన్ని డివిజన్లలో డివిజన్ల అధ్యక్షులు ఇంచార్జులు సంతకాల సేకరణ చేయాలని ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని



నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యేంతవరకు ఇలాంటి కుట్రలను తిప్పి కొడుతామని ఓటు చాలా విలువైనదని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.డివిజన్ బాధ్యుడు పెద్దిగారి తిరుపతి ఆధ్వర్యంలో 64 డివిజన్ కు సంబంధించిన పి.పద్మ,కోమలత, మనీషా, ఆరిఫ్,వెన్నెల,సోహెల్ శివాని తదితరులు పత్రాల పై సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్,కొరివి అరుణ్ కుమార్, బోనాల శ్రీనివాస్, అబ్దుల్ రహేమాన్,అహ్మద్ అలీ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎండి చాంద్,దండి రవీందర్, కుర్ర పోచయ్య,నెల్లి నరేష్,యనమల మంజుల,షబానా మహమ్మద్,ముల్కల కవిత,ఊరడి లత,హసీన,జ్యోతి రెడ్డి,వంగల విద్యా సాగర్,సలీం,సుదర్శన్,నాగుల సతీష్,మాదాసు శ్రీనివాస్,బత్తిని చంద్రయ్య,మహమ్మద్ భారీ,షెహెన్న తదితరులు పాల్గొన్నారు.



# పైడిమడుగులో కత్తిపోట్ల కలకలం

**సూర్య కోరుట్ల రూరల్**

మద్యం సేవిస్తూ రాజేష్,వినయ్ అనే ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమవడంతో తాగిన మైకంలో బీరు బాటిల్ ముక్కలతో వినయ్, రాజేష్‌ను దాడి చేసిన ఘటన మండలంలోని పైడిమడుగు గ్రామంలో జరిగింది, చికిత్స నిమిత్తం గాయపడిన రాజేష్‌ను ఆసుపత్రికి



తరలించారు.పాత కక్షలు తోనే వినయ్ అనే యువకుడు రాజేశ్ అనే వ్యక్తిపై బీరుసీసాతో దాడి చేసినట్టు అనుమానిస్తున్నారు పూర్తీ వివరాలు తెలియ వలసి ఉంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మాజీ సర్పంచ్‌లు

## - ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని ఆర్య వైశ్య కమ్యూనిటి హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో నిధులు ఖర్చు చేస్తోందన్నారు.కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవాలని సూచించారు.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువగా ఉండాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని పేర్కొన్నారు.ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**- కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక**

మామిడిపల్లి మాజీ సర్పంచ్ కొక్కుల నర్సయ్య–భారత,శివంగలపల్లి మాజీ సర్పంచ్ శివంగాల ఎల్లయ్య,విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు సంకోజి సత్తయ్య తో పాటు సుమారు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గొట్టె రుక్మిణి,చందనగిరి గోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, నాగరాజు, లింబయ్య, నాయకులు బొర్ర రవీందర్, అబ్బసాని శంకర్ గౌడ్, వీరవేని తిరుపతి యాదవ్,ఐదరి శ్రీనివాస్,గొట్టెపర్తి రామచంద్రం, దేవరకొండ చారి,కచ్చకాయల బాలరాజు, బాదవేని బాలరాజు, బొడ్డు రమేష్,ఇప్ప రాములు, బాపురెడ్డి, గంగుల ఎల్లయ్య, వెలిశాల శ్రీనివాస్, అతికం శ్రీనివాస్,రాస రవీందర్ రెడ్డి, బండి ప్రభాకర్,సల్లా కార్తీక్ గౌడ్, పాకాల వినయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

## - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ - కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తపై ఉందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గుర్తు చేశారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండలానికి చెందిన నాయకులు, ముఖ్య కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థుల గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రతి గడపకు వెళ్లి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలను వారికి వివరించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటిసి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని చెప్పారు. ప్రజలతో నిత్యం సత్సంబంధాలు కొనసాగించాలని, వారికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి కూడా తీసుకు వస్తే ఆ సమస్య పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. అంతర్గాం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలఉపేతం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి రామగుండం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగయ్య ఆధ్వర్యంలో అంతర్గాం మండలానికి చెందిన పొట్యాల మాజీ సర్పంచ్ వేల్పుల సమ్మయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆరుముళ్ళ మల్లేష్, గుమ్మల తిరుపతి, గోలివాడ రాజేష్, బోరే శ్రీకాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గోదావరిఖని పట్టణానికి సమీపంలోని గోదావరి నది బ్రిడ్జి సమీపంలోని వనదేవతలు సమ్మక్క-సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పరిశీలించారు.

# సుప్రీం కోర్ట్, హై కోర్ట్ లో "స్థానిక ఎన్నికల పంచాయతీ"

## - రిజర్వేషన్ లు మారుతాయా! లేదా! అని గ్రామాలలో జోరుగా చర్చ

## - ఆశల పల్లకిలో ఆశావాహులు

**సూర్య, సెంటినరీ కాలనీ**
స్థానిక ఎన్నికల పంచాయతీ పోరు ముందుకు సా...గేనా! అ...గేనా! అనేది ప్రస్తుతం గ్రామాలలో జోరుగా చర్చ సాగుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో నిలుచునే ఆశావాహు అభ్యర్థులు ఆశల పల్లకిలో ఉరేగుతున్నారు. ఈ రోజు "ఉద్దెర అడగరాదు" అన్న మాదిరిగా దిన దిన గండంగా స్థానిక ఎన్నికలు వాయిదాల మీద వాయిదాలు పెడుతూ, నేడో రేపో అనే ఆశతో తెలంగాణ లో స్థానిక సస్పెన్షన్ కొనసాగు....తుంది. ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ "ఎన్నికల కోడ్" అమలు చేసింది. ఈ క్రమంలో "బిసి" రిజర్వేషన్ పై ఎన్నికలకు అడ్డంకిగా మారుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం




రిజర్వేషన్ లు ఇస్తామని ప్రకటించింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో మల్లగుల్లాలు పడ్డాడు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు లో 50 శాతం రిజర్వేషన్ల అమలుకు అడ్డంకిగా ఉన్న తీర్పు అడ్డ మచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం అసెంబ్లీలలో బిల్లు పాస్ చేసి, ఆర్డినెన్స్ ఆమోదం చేయాలనీ గవర్నర్ కు పంపారు. ఈ క్రమంలో సెప్టెంబర్-30వ తేదీ లోగా స్థానిక ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో ప్రభుత్వం జీవో నెంబర్-9 జారీ చేసింది. దీంతో హుటాహుటిన 42 శాతంతో బిసి రిజర్వేషన్ లు అన్ని జిల్లాలో కలెక్టర్లు తీసి, సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్లు ప్రకటించారు. కాగా జీవో ను సవాల్ చేస్తూ హైకోర్టులో మాధవ రెడ్డి పిటిషన్ వేయగా ఈ నెల 8వ తేదీన వాయిదా చేశారు. 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండవద్దని సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, సోమవారానికి వాయిదా వేశారు. దీంతో రెండు హై కోర్టు లలో తీర్పు ఏమి వస్తుందో ? అని ప్రజలు, ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం రిజర్వేషన్లు ఉంటాయా...? లేదా? అనే చర్చ ప్రధానంగా నిలిచింది.

# సింగరేణి గెస్ట్ హౌస్‌కు రూ.33.13 కోట్లతో టెండర్లు

## - 5 అంతస్థులతో భవననిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థ గెస్ట్ హౌస్, ట్రైనింగ్ సెంటర్ నిర్మాణంకు రూ.33.13 కోట్లతో టెండర్లు పిలిచింది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్:12 లో ఎన్.బి.టి నగర్‌లో 5 అంతస్థులతో ఈ భవనం నిర్మించనున్నారు. సింగరేణి సంస్థ కు హైదరాబాద్ లో లక్డీకాపూల్ లో స్వంత కార్పొరేట్ కార్యాలయం ఉంది. దీనికి తోడు ఇదే ప్రాంతంలో అధికారులు మెడికల్ వచ్చినప్పుడు ఉండేందుకు "ట్రాన్సిట్ గెస్ట్ హౌస్" ఉంది. ప్రధాన గెస్ట్ హౌస్ విజయనగర్ కాలనీ లో అద్దె ప్రాతిపదికన తీసుకున్నారు. దీనికి గాను ప్రతి నెల రూ.1.75 లక్ష అద్దె చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో స్వంత గెస్ట్ హౌస్ ను




నిర్మించాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ నిర్ణయించారు. ఈ మేరకు సుమారు 1000 గజాల ప్రభుత్వ భూమికి రూ.15 కోట్లు ప్రభుత్వానికి చెల్లించగా ఈ భూమిని కేటాయించినట్లు తెలిసింది. తదనంతరం 12.03.2024 రోజున డిప్యూటీ జీఎం భట్టి విక్రమార్క గెస్ట్ హౌస్ కు భూమి పూజ చేశారు. ఈ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి టెండర్లు



పిలిచారు. 16,200 స్క్వేర్ ఫీట్ లలో ఈ ఐదు అంతస్థుల భవనం నిర్మించాలి. ఈ నెల 16వ తేదీ లోగా టెండర్లు వేయాలని యాజ మాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. 18 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలి. ఇతర వివరాలకు సివిల్ జీఎం డి.వెంకటేశ్వర్లు(సెల్ నెంబర్: 9491144208), ఎజిఎం ఆర్.సతీష్ బాబు( సెల్ నెంబర్ :7382751826)ను సంప్రదించాలి.

# ఆదివరాహ దేవాలయానికి వీల్ చైర్ గ్రైండర్ అందించిన లక్ష్మణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆడప. లక్ష్మణ్ కమాన్ పూర్ లోని "ఆదివరాహ స్వామి" దేవాలయానికి తన వంతుగా విరాళం అందించారు. గుడికి రూ.10 వేల విలువ చేసే వీల్ చేయిర్ (వృద్ధులు-వికలాంగులకు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయుటకు), మిక్సర్ - గ్రైండర్ (అన్న దాన కార్యక్రమం చేయు వంట శాల కొరకు) అందచేశారు. ఈ కార్యక్రమంలో వేగోళపు మల్ల గౌడ్ పాల్గొన్నారు. లక్ష్మన్‌ను స్థానిక మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అభినందించారు.



# ఘనంగా ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలు

## - వేములవాడలో ఖండ పథ సంచలన్

**సూర్య, వేములవాడ**
వేములవాడ పట్టణంలో ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఖండ పథ సంచలన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ



పట్టణ పురవీధుల గుండా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల పథసంచలన్ లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఆర్ ఎస్ ఎస్ కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచం లోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.

# మండలంలో వెహికల్ చెకింగ్ స్పెషల్ డ్రైవ్

**సూర్య కోనరావుపేట**
కోనరావుపేట మండల పరిధిలో కే. ఎస్సై ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక వాహన తనిఖీ (డ్రంక్ & డ్రైవ్) డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చి నడపించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వంటి అవసరమైన డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలన్నారు.రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ కే ప్రశాంత్ రెడ్డి సూచించారు.

# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన "సత్య ప్రసన్నా వెంకట్రామి రెడ్డి"

**సూర్య రామడుగు**
రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ అంగన్వాడి ఉపాధ్యాయురాలు గడ్డం సరోజన భర్త గడ్డం శ్రీనివాస్ బుధవారం ప్రమాదవశాత్తు కెనాల్ లో పడి మృతి చెందారు. కాగా కరీంనగర్



జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపాల్ రావు పేట మాజీ సర్పంచ్ కర్ర సత్యప్రసన్నవెంకటరాంరెడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యుల్ని ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముచ్చుంతల నరేందర్ రెడ్డి కొల్లూరి భూమయ్య డీలర్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీనారాయణ మిరియాల సంజయ్ గుడిసెల లచ్చయ్య పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**
స్వర్గీయ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి



రాజేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి జీవితమంతా పేదల, కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చాగంటి శంకర్, మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, దశరథం గౌడ్, మార్కరాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, కొమ్ము ఓదెలు, సారయ్య నాయక్, మెరుగు రాజేశం, యూత్ కాంగ్రెస్ ఇరికి మహేష్, ఎన్ఎస్‌యుఐ పరకాల ప్రశాంత్ గౌడ్, బూర్ల సంపత్, బొట్టుకు మల్లేష్, పోతు మల్లేష్, బండి రాజయ్య తదితరులు పాల్గొని గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలి

## - ఎంపీటీసీ అభ్యర్థుల దరఖాస్తు స్వీకరణ...

## - వజీ డిసిఎం ఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు...

**సూర్య, బోయినపల్లి**

మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలలో జడ్పీటీసీ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గెలుచుకుంటాం. బోయిన్పల్లి మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలలో జడ్పీటీసీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని మాజీ డిసిఎం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో అన్ని స్థానాలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బోయినపల్లి మండల అభివృద్ధికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమన్న ఎంతో గాను కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బోయినపల్లి మండల అభివృద్ధికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 5 కోట్ల రూపాయలతో 23 గ్రామాలలో సీసీ రోడ్లు డ్రైనేజీలను అభివృద్ధి చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని ఎల్లవేళలా ముందు ఉండి పనిచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత



బిఆర్ఎస్ పాలనలో ఎన్నో అవస్థలు ప్రజలు పడ్డారని కానీ నేడు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు,సన్న బియ్యం, రైతు రుణమాఫీ,500కే గ్యాస్, 9 రోజులలోనే తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఇచ్చి రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. బోయినపల్లి మండల కేంద్రం లోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్లో మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి అభిమానుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తుల కార్యక్రమంలో 11 ఎంపీటీసీ స్థానాలకు గాను మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మరో రెండు రోజులపాటు దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగం అంజయ్య,ఏనుగుల కనకయ్య,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్,కాంగ్రెస్ నేతలు సంబ లచ్చయ్య, ఉపేందర్, సుమీన్ యాదవ్, జలంధర్, నరేష్, సత్యనారాయణ రెడ్డి, వెంకటేష్,మోహన్, మహేందర్, హరికృష్ణ,రాజేష్, సతీశ్, మెరుగు మహేష్, భరత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి రాజిరెడ్డి తిరుపతిరెడ్డి, ప్రశాంత్, సత్తయ్య సురేందర్ రెడ్డి,అంజయ్య,నాగుల వంశీ, ఏనుగుల అనిల్,వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, మోహన్, దేవయ్య,భాస్కర్ రెడ్డి,సంపత్,నజీర్, ఎండి మహమ్మద్,నక్క శ్రీకాంత్, జంగ సత్యం, ప్రదీప్, జోగు రవీందర్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## సింగరేణి, గ్రామస్తుల సహకారంతో పోచమ్మ తల్లి విగ్రహాల తరలింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–3 డివిజన్ ఓపెన్ కాస్ట్–2 పక్క దేవుడా లద్నాపూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి విగ్రహాల తరలింపు జరిగింది. పాత పోచమ్మ టెంపుల్ పక్కకు ఓసీపీ–2 క్వారీ రావడం జరిగింది. దీంతో ఈ పోచమ్మ టెంపుల్ లోని విగ్రహాలను తప్పని పరిస్థితిలో తరలించాలని గ్రామస్తులు కోరగా యాజమాన్యం సహకరించింది. దీంతో రూ.1.25 లక్షలు వెచ్చించి గ్రామములోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా నూతనంగా పోచమ్మ టెంపుల్ ను సింగరేణి యాజమాన్యం నిర్మించింది. దీంతో గ్రామస్తులు బోనాల జాతర నిర్వహించారు. డప్పుల చప్పుళ్లతో విగ్రహాలను తీసుకుని వచ్చి పునః ప్రతిష్ఠ చేశారు. గ పంబాల పూజారులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కాగా త్వరలో పోచమ్మ కొలుపు ఉత్సవాలు నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు.

## పేదల పెన్నిధి...

**- కాక వెంకటస్వామి చిరస్మరణీయుడు**

**- సామాజిక కార్యకర్త...కన్నం భరత్**

**సూర్య, జూలపల్లి**



పేదల పెన్నిధి కాక వెంకటస్వామి చిరస్మరణీయుడని సామాజిక కార్యకర్త కన్నం భరత్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం దివంగత కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలను సామాజిక కార్యకర్త,కాక అభిమాని కన్నం భరత్ ఆధ్వర్యంలో కాక వెంకటస్వామి అభిమానులు,దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాక వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాతకుల మహేష్, కొట్టె నర్సయ్య, అమరగాని లింగయ్య, జెట్టి సతీష్,పల్నాటి రవీందర్,పెసరు లచ్చయ్య,కోరుకంటి లచ్చయ్య,చీదురు శ్రీనివాస్, చింతమల్ల వీరయ్య, మోదుంపల్లి సతీష్, మోదుంపల్లి రవి, ఇరుగురాల మల్లేష్, మాంకాళి రాము,మహంకాళి గణేష్, వెంకటస్వామి అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## పెటిక కుల (పురగిరి క్షత్రియ) అలయ్-బలయ్‌కి తరలి వెళ్లిన నేతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర (పురగిరి క్షత్రియ) పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ హ్యాండీక్యాఫ్ట్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ – బలయ్ కార్యక్రమంకు ఆదివారం రామగిరి, ముత్తారం మండలం నుండి 8వ కాలనీ నుంచి భారీగా పెరిక కులస్థులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కుల పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సంఘాలు సంఘాలు, యువత,వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొని, సమైక్యత భావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రయ్య, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, బిజెపి నాయకులు దాసరి మల్లేశం, పెరిక సంఘం స్టేట్ అధ్యక్షుడు మద్య లింగయ్య, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, 8వ కాలనీ నుంచి లగిశెట్టి చంద్రమౌళి, సంగతి రాజేష్, మండ సాయి, కమలాకర్ బేగంపేట్, కుమార్, మచ్చుపేట నుంచి మాజీ సర్పంచ్ ఆనంద్, జి. రాజేశం, లక్కారం నుండి మాజీ ఎంపీపీ అత్తి చంద్రమౌళి, కిలిసెట్టి సదయ్య, ఎంబడి బాబు తదితరులు పాల్గొనడం జరిగింది

## కార్మిక వర్గానికి కాక సేవలు వెలకట్టలేము

**- ఐఎన్టీయూసీ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్**

**- 98వ కాకా జయంతి కార్యక్రమం**

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**



కార్మిక నేతగా కార్మిక శాఖ మంత్రిగా కాక వెంకటస్వామి దేశ కార్మిక వర్గానికి అందించిన సేవలు మరువలేనివి అని ఐఎన్టీయూసీ ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ అన్నారు.98వ కాకా జయంతి సందర్భంగా ఆర్జీ–2 ఐఎన్టీయూసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఆదివారం రోజున సింగరేణి కార్మికులు అనుభవిస్తున్న హక్కుల వెనుక ప్రత్యక్షంగా పరోక్షంగా కాకా కృషి ఉంది. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఐ.రెడ్డి సంపత్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రటరీ తోకల సమ్మయ్య, చిలుముల అవినాష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బధావత్ హరిహరన్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి వాసాల అశోక్, జాన్, వర్క్‌షాప్ సెక్రటరీ వంగ సురేష్, సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ తోడే తిరుపతి, నాయకులు రెడ్డి రాజుల తిరుపతి, మధుసూదన్, సీను, చంటి సదానందం, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**- అధ్యక్షులుగా ఎర్ర గిరిధర్**

**సూర్య, బోయినపల్లి**



మండలం తడగొండ బీసీ కాలనీలో యువకులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతనంగా బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్గా ఎర్ర గిరిధర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె గౌషొత్, సెక్రెటరీ బొమ్మన ప్రదీప్, క్యాషియర్ గరిగంటి వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా దూస వెంకటేష్, ముఖ్య సలహాదారుడు దూస సంజీవ్, కార్యవర్గ సభ్యులు బత్తిని రాజు, ఎస్.కె.షాదుల్, పిట్టల అఖిల్, ఎర్ర చరణ్, ఊకంటి సతీష్‌లను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా మునీరుద్దీన్

**- సేవలపట్ల అవార్డు**

**సూర్య, ఇల్లంతకుంట**



రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రమైన ఇల్లంతకుంట కు చెందిన ఎం డి మునీరుద్దీన్ జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికకావడం, ఆ సేవలపట్ల అవార్డు, ప్రశంస పత్రాన్ని ఆదివారం అందించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి డిగ్రీ,పీజీ కళాశాలలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో గురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందించిన సిద్దిపేట పట్టణంలోని కింగ్స్టన్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మునీరుద్దీన్‌ను గురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా చైర్మన్, జాతీయ అధ్యక్షుడు గంగారపు మల్లేశంతో పాటు సంస్థ ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్ సంస్థ ప్రతినిధులకు మునీరుద్దీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులుగా మోతే బాబు

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రం లోని స్థానిక మహాలక్ష్మి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కంటి అధ్యక్షులుగా మోతే బాబు, గౌరవ అధ్యక్షులుగా బాసెట్టి మౌలయ్య, ఉపాధ్యక్షులుగా నాగుల శంకర్, కార్యదర్శిగా మార్త రాజు, ప్రధాన కార్యదర్శిగా పిట్టల బాబు, కోశాధికారిగా ఆవిరేని సతీష్ రావు, సలహాదారులుగా పోతరాజు రవి, కత్తి తిరుపతి, కమిటీలో ఎనిమిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్షులు మోతే బాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ఆలయ కమిటీ ఆదరాభిమానాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిశెట్టి డీసీ రాజు, పులి సత్యం, తోట నాగరాజు,సంకి శ్రీనివాస రావు, బ్యాంకు తిరుపతి, ఆలయ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొలనూర్‌లో కాక వెంకట స్వామి జయంతి

**సూర్య, ఓదెల**

పెద్దపల్లి మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి 96 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొలనూర్ రైల్వే గేట్ వద్ద ఫోటోకు పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. గుండేటి ఐలయ్య యాదవ్ తల్లి గారైన గుండేటి లక్ష్మీ గారి 8 వ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించిన గుండేటి ఐలయ్య యాదవ్, తదితరులు, ఆయన మాట్లాడుతూ తన తల్లి స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమాలు చేయడం పోరాటాలు చేసి కేసులను ఎదుర్కోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్పి రాజయ్య గౌడ్, ఓదెల మల్లికార్జున టెంపుల్ డైరెక్టర్ జంగం కొమురయ్య యాదవ్, గాజుల శివశంకర్,కందుల అశోక్ పటేల్,జంగం కొమురయ్య,వేల్పుల కుమార్ యాదవ్,తుమ్మలకొండయ్య, గుండేటి ఐలయ్య, నరసయ్య, తుమ్మల సంపత్, ఆవుల రాజయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ బాకీ కార్డు' తో కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం...

**- కాంగ్రెస్ మ్మోసపూరిత పాలనకు విసిగిపోయి.. ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు**

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి విజయమ్మ నిలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం"లో సీనియర్ నాయకులు కౌశిక హరి, తాజా మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన పూర్తిగా గాడి తప్పిందని, సంక్షేమం, అభివృద్ధి ఆగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 22 నెలల్లోనే రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూ.1.16 లక్షల కోట్లకు పైగా బకాయిల భారంతో నీరసించిందని అన్నారు. రాష్ట్రంలో నేడు అన్నివర్గాల ప్రజలు తమకు రావాల్సిన బకాయిల కోసం వీధుల్లోకి వచ్చి పోరాటాలు చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రత్యేకంగా



సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నిక ల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక మర్చి పోవడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వాటి ఊసే లేదని, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్ళు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కారకర్తలు బాకీ కార్డు ను గడపగడపకూ తీసుకువెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని చందర్ పిలుపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను విసిగిపోయిన ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మ్మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను అందించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో విలేఖరుల సమావేశం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెలుకలపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఇంజపురి నవీన్ కుమార్, మేతుకు దేవరాజ్, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, మేడి సదానందం, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రావణ్, కొడి రామకృష్ణ, సారయ్య నాయక్, కోర్రీ ఓదేలు, ముద్దసాని సంధ్యా రెడ్డి, చింటూ, కనకలక్ష్మి, గుర్రం పద్మ, రామరాజు పాల్గొన్నారు.

# పీడిత ప్రజలకు అధికారాన్ని ఇచ్చిన అంబేద్కర్

**- అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ రావు**

**సూర్య జగిత్యాల**

పీడిత వర్గాలు, అణగారిన వర్గాలు పాలకులుగా మారితే తమ వర్గాలకు న్యాయం చేసి సమసమాజ స్థాపనకు కృషి చేస్తారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వివిధ ప్రజలకు రాజకీయ అధికారాన్ని కల్పించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కారంగుల వసంత్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వసంత రావు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయ కుంటే పీడిత వర్గాలు బానిసలుగా మిగిలి పోయేవారని అన్నారు. ఈ రోజు స్థానిక సంస్థల



ఎన్నికల్లో పోటీ చేసే వారందరికీ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి కారంగుల వసంతరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ అనుకూలం అని రాజ్యాంగంలో అవకాశం కల్పించారు. తద్వారా ప్రజా ప్రతినిధులు గా అన్ని వర్గాలవారు ఎన్నిక కావచ్చని అన్నారు. పీడిత వర్గాలు, అణగారిన వర్గాలు పాలకులుగా మారితే తమ వర్గాలకు న్యాయం చేస్తారని అన్నారు. దళితుల అభివృద్ధికి చట్టం చేసి అమల్లో మాత్ర%శీ% తీవ్ర అన్యాయాన్ని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం దళిత బంధు ద్వారా కొన్ని కుటుంబాలను ఆదుకుందని అనంతరం వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం మంజూరైనా యూనిట్లను రద్దు చేయడం చట్టం విరుద్ధం అన్నారు. సబ్ ప్లాన్ నిధులు మళ్లించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని అన్నారు. బీసీలను వర్గీకరణ అమలు ద్వారా ఎలా ఐతే ఐక్యత లేకుండా చేసారో దళితుల మధ్య విభజన చేసి ఐక్యతను దెబ్బ తీసారని విచారం వ్యక్తం చేశారు. ఇడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ మాత్ర%శీ% ఇలాంటి వర్గీకరణ లేకుండా లాభం పొందుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో దళితులు జనరల్ స్థానాల్లో పోటీ చేయాలనీ పిలుపు నిచ్చారు. ప్రతి ఆదివారం కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ ని అభినందించారు. కార్యక్రమంలో మద్దెల నారాయణ, కడమండ కమలాకర్, పులి గోవర్ధన్, చంక్ మహేష్, బైట్ల ప్రకాష్,నల్ల సురేష్, బొల్లం రమేష్, కడమండ వెంకటి, పల్లె రవి, రాగం రమేష్, బొంకటి రవి, బోట్ల రత్నం, దాసరి లచ్చయ్య, అనంతుల కాంతారావు, బొల్లం ప్రభాకర్, కయితీ శ్రీనివాస్, మద్దెల గోవర్ధన్, మద్దెల భాస్కర్, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలు

**- వేములవాడలో ఖండ పథ సంచలన్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఖండ పథ సంచలన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ పురవీధుల గుండా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల పథసంచలన్ లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఆర్ ఎస్ ఎస్ కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచం లోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరిం చారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.



# పేదల పెన్నిధి కాకా వెంకటస్వామికి భారతరత్న ఇవ్వాలి

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల టౌన్**

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తొలిదశ,మలిదశ ఉద్యమాల్లో అలుపెరగని పోరాటం చేసి తుపాకులకు ఎదురొడ్డి బుల్లెట్ గాయమైన వెన్ను చూపిన ధైర్యశాలి కాకా వెంకటస్వామి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కేంద్ర మాజీ మంత్రి,మాజీ వర్కింగ్ కమిటీ సభ్యుడు,మాజీ పిసిసి అధ్యక్షుడు గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన జయంతి ఉత్సవాలలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ అనగారిన వర్గాల నుంచి ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగి పేదల పక్షాన పోరాటం చేసిన కాకా వెంకటస్వామికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ సంఘ లింగం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు నయిమ్,ఏ ఆర్ అక్బర్,వసుల కృష్ణ ప్రసాద్,రంజిత్ గుప్తా,లక్ష్మణ్,రషీద్ పాల్గొన్నారు.

# ఈనెల 7న కరీంనగర్ లో రేవా ధర్నా

**- రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రయోజనాలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెల్లించాలని రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 7న కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా తలపెట్టామని ఆయన తెలిపారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రేవా జగిత్యాల జిల్లా సమావేశం జగిత్యాల జిల్లా కన్వీనర్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్నం రా%శీ%రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో చంద్రమౌళిమాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదని ఆవేదన వ్యక్తం చెందారు.ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెడుతున్నందున ఈ ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గద్దె జగదీశ్వర చారి,ప్రధాన కార్యదర్శి సుంకిశాల ప్రభాకర్ రావు, కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేయడానికి వెనుకాడమన్నారు.కోశాధికారి కనపర్తి దివాకర్ మాట్లాడుతూ ఈ ధర్నా కు జగిత్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరయి ధర్నా విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం లక్ష్మీనారాయణ, దుబ్బయ్య, చంద్రమౌళి శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

